విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 18 నవంబర్, 2023   8 పేజీలు

నూతన సచివాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని మిట్టామనుపల్లె గ్రామంలో నూతనంగా 17.50 లక్షల రూపాయల తో నిర్మించిన వై.యస్.ఆర్.విలేజీ హెల్త్ క్లినిక్ ,మరియు 21.80 లక్షల రూపాయల తో నిర్మించిన వై.యస్.ఆర్ రైతు భరోసా భావనాన్ని మరియు వనిపెంట గ్రామంలో నూతనంగా 40 లక్షల రూపాయలతో నిర్మిం చిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి ఎస్, బి. అంజాత్ బాషా మైదుకూరు శాసనసభ్యు లు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ వై.యస్. ఆర్.సిపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి,ప్రభుత్వ వ్యవసా య శాఖ సలహాదారులు. ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మైదుకూరు నియోజకవర్గ పరిధిలో ని ప్రజా ప్రతినిధులు,మండల వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, శాసన సభ వ్యవహారాల సమన్వయ కర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా... సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారని.. ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓలు రంగస్వామి, మురళిలు, రామకృష్ణరెడ్డి, డిఎస్పీలు మహబూబ్ బాషా, కేశప్ప, విఎన్ కే చైతన్య, ఎస్సి ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మరియు సాధికారికత జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి అబ్సలోమ్, జిల్లా నిఘా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తూ.. రబీ సీజన్ రైతులను సన్నద్ధం కావాలని.. జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు.. వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి.శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజుతో పాటు జేసీ గణేష్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ భరత్వాజ్ పాల్గొనగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఆరుతడి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని ఆయకట్టు పరిధిలో పంటల సాగు కు అందుబాటులో ఉన్న నీటి వనరులైన బోర్లు, బావులు తదితరాల ను సద్వినియోగం చేసుకుని అందుకు అనువుగా పంట రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాల్సి ఉంటుందన్నారు.సెరికల్చర్ లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అందుకు తగ్గట్టుగా యువతను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కడప నగరంలో రైతు బజార్లను పెంచాలని సబందిత అధికారులను ఆదేశించారు.అలాగే అగ్రికల్చర్ మార్కెటింగ్ గోడౌన్ల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో చిరుధాన్యాల పంటల సాగు విస్తీర్ణం దిగుబడులు పెంచడానికి రైతులు అవగాహన కల్పించాలని ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆ దిశగా వ్యవసాయ శాఖ డివిజన్ల వారీగా టార్గెట్లు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి ఆయా డివిజన్ల పరిధిలో చేపట్టాల్సిన అన్ని ప్రక్రియలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతొందన్నారు.రైతులు సాగు చేసేందుకు విరివిగా రుణాలు ఇప్పించేందుకు సహకరించాలని ఎల్.డి.ఎం కు సూచించారు.పశువులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు.. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ శాఖల శాఖలు సాధించిన ప్రగతిని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలను, ఆర్బికేల సేవలను సమావేశంలో వివరించారు. గత జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో చర్చించిన అంశాల ప్రతిపాదనలకు చేపట్టిన చర్యలపై నివేదికలను సమర్పించారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన.. పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరణలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు బలరాం రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయ కుమారి, డీసిఓ సుభాషిణి, డిపిడి ఆత్మ పద్మాలత,అనిమల్ హస్బండరి అధికారిని శారదమ్మ, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ ఎడి శ్రీనివాసుల రెడ్డి,కేవికే డా వీరయ్య, ఎఆర్ఎస్ సైంటిస్టు డా సునీల్ , ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్ సప్లై, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికే మండల స్థాయి స్పందన: జేసీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : సమస్యల పరిష్కారానికే మండల స్థాయి స్పందన కార్యక్రమాల ను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాయచోటి ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహమ్మద్ లు అన్నారు.శుక్రవారం లక్కిరెడ్డిపల్లె లోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో జగనన్న కు చెపుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ. జగనన్నకు చెపుదాం కార్యక్రమం నియోజక వర్గంలో మూడు మండలలలో పూర్తి అయిందన్నారు.చుక్కల భూములకు హక్కులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అసైన్మెంట్ కమిటీల మొదటి విడత పూర్తి అయ్యిందని, రెండవ విడత కూడా త్వరలో ప్రారంభం అవుతుందన్నారు.ప్రభుత్వం సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలు తీసుకువచ్చి ప్రజల చెంతకే పాలన ను తీసుకువచ్చారని, అక్కడా పరిష్కారం కానీ సమస్యలుపై మండల కేంద్రంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల సమక్షంలో జరిగే జగనన్న కు చెపుదాం కార్యక్రమాలు జరుగుచున్నాయన్నారు. వెలిగల్లు ప్రాజెక్ట్ నుంచి అధికారుల సహకారంతోనూ,సొంత డబ్బులు వెచ్చించి లక్కిరెడ్డిపల్లె మండలంలో చాలా చెరువులకు నీరు అందుతోందన్నారు.దొర్రి చెరువుకు కూడా నీరు అందుతోందన్నారు.వీటి వల్ల కొంతమేర త్రాగునీటి ఇబ్బందులు తీరాయన్నారు.వర్షాభావ పరిస్థితులు వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటలు దెబ్బతిన్నాయని ఇన్ ఫుట్ సబ్సిడీ పంట నష్ట పరిహారం అందేలా చూడాలని వ్యవసాయశాఖాధికారులుకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు.త్రాగునీటి సమస్యల పరిష్కారానికి జె జె ఎం నిధులును వినియోగించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులుకు సూచించారు. మండలంలో అర్హులైన రైతులకు సంబంధించిన డీకేటీ భూములు, డాటెడ్ లాండ్, 20 సంవత్సరములు రైతుల అనుభవంలో ఉన్న డీ కే టి పట్టాలు ఉన్న వారి కి ప్రభుత్వం ఆసైన్ నుండి తొలగించే గొప్ప కార్యక్రమం చేపడుతోందని అలాంటి రైతుల వివరాలు డిసెంబర్ 10 లోపు పూర్తి చేయాలని వీఆర్వోలకు సూచించారు.వారి అనుభవంలో ఉండి రైతులు సాగు చేసుకుంటూ ఉంటే వారికోసం ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా డీకేటి పట్టాలను ఇవ్వడానికి ఇప్పటికే మండలంలో 359 ఎకరాలను సిద్ధం చేసిందని వారం లోపు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని తాసిల్దార్ కు సూచించారు. రైతుల విషయంలో ఎక్కడ కూడా లంచం అనే మాట వినపడకూడదని రెవెన్యూ సిబ్బందిని ఆయన హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్నకు చెబుదామనే కార్యక్రమాన్ని చేపడుతుందని, లక్కిరెడ్డిపల్లెలో రైతుల భూముల సమస్యలు ఉన్నట్లు తన వద్దకు వచ్చిందని మరొక రోజు ప్రత్యేకంగా లక్కిరెడ్డిపల్లిలో క్యాంపు ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై పరిష్కారానికి చరోచూపేందుకు తాను అందుబాటులో ఉంటానని అన్నారు. మండల

-2లో

జాతీయ స్థాయి క్రీడలకు రైల్వే కోడూరు వేదిక కావాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జాతీయస్థాయి క్రీడలకు రైల్వేకోడూరు వేదిక కావాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.కె బుడుగుంటపల్లి గ్రామ పంచాయతీలోని గవర్నమెంట్ హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం రాష్ట్రస్థాయి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడల జెండా ఆవిష్కరించి క్రీడలు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను తట్టుకునే మానసిక సామర్థ్యం కలుగుతుందన్నారు. క్రీడాకారులు మంచి నైపుణ్యం ప్రదర్శిస్తే ఒలంపిక్ స్థాయిలో కూడ మెడల్స్ సాధించి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చున్నారు. పరస్పర సంస్కృతి అలవాట్లు తెలుసుకోవడానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. రైల్వేకోడూరు లో రాష్ట్రస్థాయి క్రీడలు జరగడం గర్వకారణమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను డాక్టర్లు ఇంజనీర్లు అకౌంటెంట్లు ఐఏఎస్ ఐపిఎస్ లుగా తీర్చిదిద్దాలని ఆశయంతో ఉన్నారు,

-2లో

జీతం వస్తేగాని జీవనం గడవదు

ఏడాదిగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న అంగన్వాడి ఆయా

విశాలాంధ్ర - సుండుపల్లి: మండల పరిధిలోని గుండ్ల పల్లి అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా లక్షు మమ్మకు 11 నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా నని జీతం వస్తేగాని జీవనం గడవదని ఆమె ఆవేదన వెళ్లం చేసింది గత ఏడాది డిసెంబర్ నుండి తనకు జీతం రాలేదని వారు బ్యాంక్ అకౌంట్తో పాటు మరికొన్ని దరఖాస్తులు ఇమ్మన్నారని అన్ని ఇచ్చి న ఇంతవరకు జీతం అందలేదని దీంతో తనకు జీతం రాక అప్పు లు తెచ్చుకొని జీవనం సాగిస్తున్నానని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని తనకు రావలసిన మొత్తం జీతాన్ని అందజేయా లన్నారు గ్రామస్తులు సైతం నిరుపేదైన ఆయా లక్షుమమ్మకు గత కొన్ని నెలలుగా జీతం రాలేదని దీంతో ఆమె ఎలా జీవించాలని వాపోయారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై శిక్షణ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రంతుల్లయ్య, మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, మండల విద్యాధికారి శివప్రసాద్, జిల్లా స్పోర్ట్స్ అధికారులు నూర్, శ్రీనివాసరాజు, అబ్దుల్, మునాఫ్తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.

జిల్లా క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ ఏకగ్రీవం

విశాలాంధ్ర -గుర్రంకొండ: అన్నమయ్య జిల్లా మదనపల్లి క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు జిల్లా అధ్యక్షులుగా బోనసి జాన్ బాబు ఉపాధ్యక్షులుగా జాన్ సీనా సెక్రటరీగా బి జాన్సన్ జాయింట్ సెక్రటరీగా సామ్సన్ ట్రెజరర్ గా అలియాస్ నాగరాజా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సామ్యూల్ ఎర్రప్ప రమేష్ సుధాకర్ ఇజ్రాయిల్ యాసియా సతీష్ విజయ శేఖర్ ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవ సమస్యలను పరిష్కరించుటకు తమ వంతు కృషి చేస్తామన్నారు కృతజ్ఞతలు తెలిపారు.

.. రైల్వేకోడూరు వేదిక కావాలి

(మొదటి పేజీ తరువాయి) అలా కాకుండా వారిని తల్లిదండ్రులు అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ముందుకు రావాలన్నారు. ఫిజికల్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ 12 జిల్లాల నుంచి 24 టీం లు వచ్చారన్నారు. 24 టీం లకు గాను 485 మంది క్రీడాకారులు వచ్చారన్నారు. హోరాహోరీగా ఉత్కంఠ భరితంగా పోటీలు జరిగాయి. వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమసవర్ధ, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచి దార్ల చంద్రశేఖర్, రైల్వేబోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఆర్ఐఓ రమణరాజు, అబ్బర్వర్ జయరాజు, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, పిఇటి చంద్రమోహన్ రాజు, రెడ్డి ప్రసాద్ రెడ్డి, అరుణ, నాగేశ్వర రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సిఐ టి మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ-1 హసావత్ డాక్టర్ నాయక్, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ ఛైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, కంపరాజు నాగేంద్రరాజు, కంచర్ల రమణారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

.. మండల స్థాయి స్పందన

(మొదటి పేజీ తరువాయి) వ్యాప్తంగా 82 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులు వారి వారి కార్యాలయాలకు చేర్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు , మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

లక్కీడిప్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర- పులివెందుల: పల్లె వెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల లక్కీ డిప్ విజేతలకు బహుమ తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా సంస్థ డిపో మేనేజరు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బస్సులలో ప్రయాణించే విధంగా ప్రయా ణీకులను ప్రోత్సహించే నిమిత్తం ప్రతి నెల లక్కీడిప్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో పల్లెవెలు గు బస్సులలో ప్రయాణించే ప్రయాణీకుల వివరాలను సేకరిస్తామన్నారు. వారి వివరాల ఆధారంగా డిప్ తీస్తామన్నారు. డిప్‌లో ఎంపికైన విజేతలకు బహుమ తులను అందిస్తామ న్నా రు. ఈ క్రమంలో 15 రోజుల పాటు బస్సులో ప్రయాణించిన ప్రయా ణీకుల వివరాల ఆధారం గా శుక్రవారం డిప్ తీశామన్నారు. ఇందులో వేంపల్లెకు చెందిన ప్రభావతి, అలవ లపాడుకు చెందిన దేవదత్తం, వీరపునాయు నిపల్లెకు చెంది లక్ష్మిలు ఎంపికయ్యారన్నారు. వీరికి స్థానిక డిపో కార్యాల యంలో బహుమతులను పంపి ణీ చేశామ న్నారు. ఈ బహుమతులు శ్రీలక్ష్మి వెంకటేశ్వర మెడికల్, మధుమేహ వ్యాధి నిపుణురాలు చంద్రలేఖలు స్పాన్సర్ చేశారన్నారు. పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించి మరిన్ని బహుమతులను పొందాలని ఆయన కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర -రామసముద్రం: మూతబడిన ప్రభుత్వ పాఠశాలలు ఎవ్వరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామసముద్రం ఎంఈఓ హేమలత తెలిపారు విశాలాంధ్ర దినపత్రికలో శుక్రవారం "గొర్రెలు మేకలకు నిలయాలుగా విద్యాల యాలు "అనే కథనం వెలువడింది స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు వెంటనే అలాంటి పాఠశాలలు ఆక్రమణల నుండి కాపాడాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో మండలంలోని కేసి పల్లి పంచాయతీ వైకురపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ను శుభ్రం చేసి పాఠశాలకు తాళాలు వేసి స్వాధీనపరుచు కున్నారు. ఈ సందర్భంగా ఎంఈ ఓలు హేమలత ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంతాలలో కొన్ని గ్రామాలలో విద్యార్థులు లేక పాఠశాలలు మూతపడ్డాయని విద్యార్థుల సంఖ్య పెరగగానే తిరిగి పునః ప్రారంభిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రామ ప్రజలు సహకరించి పాఠశాలలు ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

ఆదర్శవిద్యార్థిని వహీద

విశాలాంధ్ర-కాశినాయన : రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని వహీద ఆదర్శ విద్యార్థిని అని ఎం.ఇ.ఒ. నిర్మల, సర్పంచ్ మూల గుర్రమ్మ అన్నారు. ఎం.ఈ.ఓ నిర్మల శుక్రవారం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలోత్సవ్ విజేత వహీదాకు బహుమతులు అందించి, అభినందించారు. ఈమెకు గైడ్ గా వ్యవహరించి, కడపకు తీసుకొని పోయి చిత్రలేఖనం పోటీలలో పాల్గొనేలా శిక్షణ నిచ్చిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతిని మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భం గా ఎం.ఈ.ఓ నిర్మల మాట్లాడుతూ విద్య తోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరన్నారు. స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం తదితర మహానుభావులను ఆదర్శం గా తీసుకొని చక్కగా చదివి గొప్పవారు కావాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలలో పాల్గొనేలా ఉపాధ్యాయుల వద్ద శిక్షణ పొంది వహీదాలా పాఠశాలకు, మండలానికి మంచి పేరు తేవాలన్నారు. వహీదాను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు పోటీ పరీక్షలలో ధైర్యంగా పాల్గొనాలన్నారు. తమ పాఠశాల విద్యార్థిని వహీదాను బహుమతులిచ్చి ప్రోత్సహించిన ఎం.ఇ.ఒ. నిర్మలను ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రవీంద్రబాబు, దాదాపీర్,వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, జ్యోతి మహేష్ కుమార్, పరిమళజ్యోతి, విజయలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం లో, రంగసముద్రం-1, వార్డ్ సచివాలయం పరిధిలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, (మలేరియా) తక్కోలు నరసింహ రెడ్డి పర్య వేక్షణ లో అంటు వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమల లార్వా నియంత్రణ, డెంగు, మలేరియా, చికెన్ గున్య, ఫైలేరియా, వైరల్ ఫీవర్స్, మొదలగు, జాతీయ కీటక జనిత వ్యాధుల గురించి, ప్రజలకు అవగాహన, లార్వా, దోమల నియంత్రణ, వాటి నివారణ, వాటి గురించి ప్రజలకు గ్రూప్ మీటింగ్ లో రచ్చ బండ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమకాటునుండి ప్రతి ఒక్కరు రక్షించు కోవడానికి, ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని తెలియచేసారు. ఆరోగ్య విద్య ద్వారా ఆశా కార్యకర్తలు, అందరూ కూడా ప్రతి ఫ్రైడే డ్రైడే ప్రజలను పాటించమని తెలియచేయా లని, ప్రతి శుక్రవారం ఇం టింటికి వెళ్లి దోమ లార్వ నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి, వాటిని నివారిం చాలని, దోమల లార్వా నియంత్రణకు, వేస్ట్ ఆయిల్ బాల్స్, మొదలగు వాటిని ఉపయోగించాలని తెలిపారు. తదుపరి, పోరు మామిళ్లలోని మహిళా బాలికల వసతి గృహాన్ని సందర్శించి, హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడి, పిల్లల ఆరోగ్య పరిస్థితి, ఫీవర్ కేసెస్ గురించి పరిసరాల పరిశుభ్రత, బాత్ రూమ్స్, బెడ్ రూమ్స్, విండోస్, మెస్‌లు (జాలీలు) ఏర్పాటు గురించి పర్యవేక్షణ, చేశారు. ఈ కార్యక్రమంలో సి.మురళి కృష్ణ, బి.యంగయ్య, చిన్నపుల్లయ్య, సాధు వెంకటేశ్వర్లు, వి. శివరామి రెడ్డి, నిర్మలమ్మ, కుమారి, ఐశ్వర్య, కుమారి, ప్రియాంక, జ్యోత్స్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర - మైదుకూరు : కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూముల్లో భూకబ్జాదారులు అక్రమ కట్టడాలను యదేచ్ఛగా చేస్తున్నారు. మైదుకూరు మండల పరిధిలోని నంద్యాలంపేట గ్రామపంచాయతీ సర్వేనంబర 834/1లో ఒక అధికార పార్టీ నాయకుడు యదేచ్ఛగా అక్రమ కట్టడాలు కడుతున్నాడని స్థానికులుఆరోపిస్తున్నారు. అక్రమ భవనం కట్టడాల సమీపంలోనే చర్చిల నిర్మాణం పేరిట విదేశీ నిధులు తెచ్చుకుంటూ యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని తువ్వపల్లె గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. టీచర్ రవీంద్రబాబు,సురేష్, రాజా తదితరులు అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. రెవిన్యూ రికార్డు నందు ఆక్రమిత భూమి రాళ్లగుట్టగా ఉందని, కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వం భూమిని కాపాడి, అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొనసాగుతున్న దస్తావేజు లేఖర్ల నిరసన

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పక్కన మైదుకూరు ప్రాంత దస్తావేజులేఖర్ల నిరసన నాలుగో రోజు కొనసాగుతోంది. కడప జిల్లాతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్టర్ కార్యాలయాల పరిధిలో గత నాలుగు రోజులు గా దస్తావేజులేఖర్లు పెన్డౌన్ నిరసన కొనసాగిస్తున్నారు. గత నాలుగు రోజులు నుండి కడప జిల్లాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగడంలేదు. దీనితో ఆస్తులు అమ్మకందారులు, కొనుగోలుదారులు అయోమయంలో ఉన్నారు. దస్తావేజు రైటర్ల పెన్డౌన్ తో నిత్యం రద్దీగా కనిపించే మైదుకూరు రిజిస్టర్ కార్యాలయం బోసిపోయింది. ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పాత పద్ధతిని కొనసాగించాలని, మైదుకూరు దస్తావేజు రైటర్లు నినాదాలు చేస్తూ కార్యాలయ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు రైటర్లు సుధీర్, సామేల్, సుధాకర్, శ్రీనివాసులురెడ్డి, నారాయణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : జాతీయ గ్రంథాల య 56వ వారోత్సవాల నేపథ్యంలో శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాల యంలో విద్యార్థుల కుచిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి పాల్గొని విద్యార్థుల చిత్రలేఖన పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకు రాలు ఉమాదేవి పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని సత్రం బడిలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులను అందజేస్తామని కిరణ్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు గంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: ఉజ్వల పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని డిస్ట్రిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు ఉజ్వల్ పథకం కింద గ్యాస్ సిలిం డర్లను ఉచితంగా అందజేయడం, ఇందులో మహిళల కు అధిక ప్రాధాన్యత నివ్వడం హర్షణీయమ న్నారు. నిత్యావస రాల ధరలు పెరిగిపోయిన నేపధ్యంలో గ్యాస్ కనెక్షన్లను ఉచితం గా అంద జేయడం చారిత్రకమన్నారు. అర్హత పొందిన వారికి వెంటనే గ్యాస్ కనెక్షన్ ఏర్పాటు చేయడం మంచి పద్ధతి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత గ్యాస్ కనెక్షన్ సద్వినియోగం చేసుకోవాలని కిషోర్ విజ్ఞప్తి చేశారు.

ఆస్తి కోసం అన్నపై తమ్ముడు దాడి

విశాలాంధ్ర -మదనపల్లి : ఆస్తి కోసం అన్నపై తమ్ముడు రాళ్లతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. బి కొత్తకోట మండలంలో శుక్రవారం వెలుగు చూసిన ఘటనపై పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని నాయునిబావి పంచా యతీ, ఇరివారిపల్లెకు చెందిన చలపతి, శివప్ప అన్నదమ్ములు. వీరికి వారసత్వంగా వచ్చిన ఆస్తి ఆరు ఎకరాలు ఉంది. ఈ ఆస్తిలో తల్లిదండ్రులు వాటాలు పంచలేదు. దీంతో వాటాల కోసం ఇద్దరు గొడవపడ్డారు. ఈ గొడవలో అన్న చలపతి(50) పై తమ్ముడు శివప్ప బండ రాళ్లతో విచక్షణారహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితుల్ని కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు ఘటనపై బి కొత్తకోట పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరి వేసుకుని భువన కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర -మదనపల్లి : ఉరి వేసుకుని భవన కార్మి కుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన మదనపల్లి మండలంలో శుక్రవారం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్త వారి పల్లి పంచాయతీ, గుడిసివారి పల్లి కు చెందిన దంపతులు వినయ్ కుమార్, ప్రేమకల ఒక గానొక కుమారుడు ఏం పేరు మీ ఇంటి పేరు మీ ఇంటి పేరు శెట్టిపల్లి సుశాంత్ (19) భవన కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి రావడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన సుశాంత్ ఇంట్లోకి వెళ్లి బోల్టింగ్ కమ్మికి చీరతో ఉరివేసుకుని బలవన్మరణం చెందాడు. ఒకగాని ఒక బెట్టె ఇక లేడు అని తెలియడంతో ఆ తల్లిదండ్రులు గుండెలు పాదుకుంటూ ఇక మాకు దిక్కువరంటూ విలపించడం, చూపరుల హృదయాలను కలిచివేసింది. సమాచారం అందుకున్న మదనపల్లి తాలూకా పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అపరిశుభ్రతతోనే విషపురుగుల సంచారం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపుల పాయ ట్రిబుల్‌ఐటీ ప్రాంగణమంతా అపరిశుభ్రత వల్లనే విషపురుగులు సంచరిస్తున్నాయని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రాంగణ మంతా ఎండుగడ్డి, కంపచెట్లు నిషేధిత ప్లాస్టిక్ వస్తువు లు ఉండటం వల్ల వాటికి నిలయాలుగా మారాయ న్నారు. ముఖ్యమంగా పాకుడు జంతువులతో పాటు అడవి పందుల బెడద కూడా ఎక్కువగా ఉందని, ఈ విషయాన్ని విద్యార్థులు బయటకు చెప్పలేక మదనపడు తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ట్రిపుల్‌ఐటీలు కళకళలాడా యన్నారు. ఎక్కడా ఏ పాటి ఉపద్రవం కూడా సంభవించలేదన్నారు. కానీ జగన్ పాలనలో పరిశుభ్రత పడకేయ డంతోనే ఇటువంటి దుష్పరిణామా లు చోటు చేసుకుంటున్నాయన్నారు. ముఖ్య మంత్రి జగన్ విద్యార్థుల పాలిట కంస, శకుని మేనమామగా దాపురించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందిం చి ఇటువంటి సంఘటనలు పునరావృ తం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

బిటెక్ రవి అరెస్టు దారుణం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆ పార్టీ నాయకులు డాక్టర్ డివి సుబ్బారెడ్డి, జయ చంద్రారెడ్డిలు పేర్కొన్నారు. వేం పల్లెలో శుక్రవారం వారు విలేక రులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కు ఓటమి భయం పట్టుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలవలే మననే సంకేతాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు తేల్చేయ డంతో జగన్‌కు నిద్ర పట్టలేదన్నారు. దీంతో పోలీసుల ను పావుగా వాడుకుంటూ టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర లు చేస్తున్నారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు గులకరాళ్లుగా మారాయన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరిం చారు. ట్రిపుల్ ఐటీ కళాశాలలోకి విషపురుగు రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డాక్టర్ డివి సుబ్బారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డిలు కోరారు. వారు మాట్లా డుతూ గురువారం ట్రిపుల్ ఐటీలోకి కొండ చిలువ ప్రవే శించడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నా రు. అదృష్టవ శాత్తూ కొండచిలువ ఎవ్వరిని ఏమనక పోవడం తో గం డం తప్పిందన్నారు. ఇప్పటికైనా ట్రిపుల్‌ఐటీలోకి విషపురు గులు రాకుండా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు.

స్కూటర్ల దొంగలకు రెండేళ్ల జైలు శిక్ష

దోషులు ఇద్దరు కర్ణాటక వాసులు...

విశాలాంధ్ర- మదనపల్లి : స్కూటర్లను దొంగలిస్తున్న కర్ణాటక వాసులకు శుక్రవారం మదనపల్లి ఏడిజె కోర్టు జడ్జి అబ్రహం రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి మదనపల్లి ఏపీపీ జనార్దన్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా, బంగారు పేటకు చెందిన షేక్ ఫైరోజు (35), బంగారప్ప(27) లు మదనపల్లి లోని 1టౌన్, 2టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం బైకులను గత ఏడాది చోరీ చేశారు. ఈ కేసులో నిందితులను ఇద్దరిని అప్పటి టూ టౌన్ ఎస్సై చంద్రమోహన్ అరెస్టుచేయగా ఇన్నాళు కోర్టులో కేసు నడిచింది. కోర్టు పూర్వాపరాలను విచారించిన పిదప, నిందితులు ఇద్దరిపై నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్షతోపాటు 2000 రూపాయల అపరాధ విధిస్తూ ఏడీజె కొట్టు న్యాయమూర్తి అబ్రహం తీర్పు చెప్పారు. 2000 కట్టని యెడల మరో రెండు నెలల పాటు అదనపు జైలు శిక్ష చేయాలని తీర్పులో పేర్కొన్నట్లు తెలిపారు. దోషులను ఇద్దరికి శిక్ష పడిన వెంటనే కోర్టు సిబ్బంది మరియు పోలీసులు నిందితులను స్థానిక సబ్ జైలుకు తరలించారు.

అతి వేగం తెచ్చిన అనర్థం

బస్సులో నుంచి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు- బాధితుల్లో డిపిఆర్ఓ ఫోటోగ్రాఫర్

విశాలాంధ్ర- మదనపల్లి : అతివేగం తెచ్చిన అనర్థానికి ప్రమాదవశాత్తు బస్సులో నుంచి కింద పడి ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. కురబల కోట మండలంలో శుక్రవారం జరిగిన ఘట నపై బాధితుల కుటుంబీకులు, ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి గాంధీపురం లో ఉంటున్న మల్లికార్జున (30) అన్నమయ్య జిల్లా రాయచోటి పబ్లిక్ రిలేషన్ ఆఫీసు ఫోటోగ్రాఫర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విధులకు వెళ్లేందుకు రోజు మాదిరిగానే శుక్రవారం కూడా పుంగనూరు నుండి కడపకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సు రాయచోటికి వెళుతుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని సర్కారు తోపు వద్ద జాతీయ రహదారుల పనులు జరుగుతున్న చోట గుంతలలో బస్సు వేగంగా వెళ్లడంతో బస్సులో కూర్చుని ఉన్న ప్రయాణికుడు మల్లికార్జున అతనితోపాటు మరో ప్రయాణికుడు రాయచోటికి చెందిన శరత్ కుమార్ 21 ఉన్నటువంటి బస్సులో నుంచి కింద పడి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ బాధితులను స్థానికులు వెంటనే 108 వాహనములో చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వారికి మెరుగైన వైద్యం అందించి తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లాలని మల్లికార్జున కు సూచించారు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -మదనపల్లి : ఒంటరి జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి రైలు కింద పడి బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన శుక్రవారం సాయంత్రం బి.కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి కదిరి రైల్వే ఎస్సై రహీం కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి.. మదనపల్లి నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలం, భూములగడ్డ- వలసపల్లికి సమీపంలోని అడవి వద్ద కాపురం ఉంటున్న బూరగమంద మల్లయ్య కొడుకు రామాంజులు(55) భార్య కనక విడిపోవడంతో మూడేళ్లుగా ఒంటరి జీవితం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బి.కొత్తకోట మండలం, గోళ్ళతోపులో టెంటు వేసుకుని సమీపంలోని అడవుల్లో వనమూలికలు సేకరించి, విక్రయాలు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. భార్య పిల్లలు విడిపోయి, చెంతకు చేరకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. ఒంటరి జీవితంపై విరక్తి చెందిన రామాంజులు గోళ్ళతోపుకు సమీపంలోని రైలు పట్టాలమీదకు వెళ్లి ఎదురు వస్తున్నా రైలు కిందపడి బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న కదిరి రైల్వే ఎస్ఐ రహీం ఘటన స్థలానికి స్థానికుల సమాచారంతో చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లోని మారుతుడికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్యాన్సర్‌రోగికి రక్తదానం

విశాలాంధ్ర -సుండుపల్లి: తిరుపతిలో అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఒక క్యాన్సర్ రోగికి అత్యవసరంగా రక్తక ణాలు అవసరం కాగా సుండుపల్లె కు చెందిన సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ తిరుపతిలో గల ఎన్టిఆర్ బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తకణాలు దానం చేయ డం జరిగింది.దీంతో వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతికి చెందిన సమాజ సేవకులు షేక్ ఖదీర్, గుల్ రీనా, డేవిడ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రాజంపేట : ఇటీవల విద్యుదా ఘాతంతో మరణించిన మున్సి పల్ కార్మికుడు శ్రీను కుటుంబానికి డిఆర్డిఏ మాజీ రాష్ట్ర అధికారి యల్లటూ రు శ్రీనివాస రాజు శుక్రవారం రూ 10 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సి.నరేంద్ర పాల్గొన్నారు.

లబ్దిచేకూర్చాం.. గ్రామాలను అభివృద్ధి పరిచాం: ఎమ్మెల్యే సుధ

విశాలాంధ్ర-అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సమస్యలు తెలుసుకునేం దుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టారని బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధ పేర్కొన్నారు. శుక్రవారం అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామ పంచాయతీ సచివాలయం పరిధిలో ఎస్.వెంకటాపురం గ్రామంలోని చెన్నేపల్లె, ఉప్పుటూరు, మలినేనిపట్నం తదితర హరిజనవాడలలో రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం. ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ ఇన్‌చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అధికారం చేపట్టగానే 95శాతం నెరవేర్చా మన్నారు. ఒక కుటుంబానికి రూ. 5లక్షల వరకు లబ్ది చేకూరిం దన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, డ్వాక్రా రుణాలు, వైఎస్ఆర్ చేయూత, ఆసరా, పెన్షన్లు ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను అభివృద్ది పరిచారన్నారు. గడపగడపకు తిరిగి ప్రతి కుటుంబానికి చేరిన లబ్దిని వివరిస్తూ మరలా ప్రజలందరు వైఎస్ జగన్‌ను ఆశీర్వదించి తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ఈ గ్రామాలలో మెటల్ రోడ్లు, సిమెంట్ రోడ్లు తదితర సమస్యలపై త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమ్మ, ఎంపీటీసీ చిన్న గంగయ్య, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, గంగిరెడ్డి, ఎంపీడీఓ సుజాతమ్మ, ఎలక్ట్రికల్ ఏఈ విజయ్‌కుమార్, బద్వేల్ రూరల్ సీఐ సుదర్శన్, ఎస్ఐ రాజు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు గంగిరెడ్డి, సింగన ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్‌గా పల్లంశెట్టి పందరి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణానికి చెందిన పల్లెంశెట్టి పందరిని బద్వేల్ నియోజకవర్గ కో కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లంశెట్టి పందరి మాట్లాడుతూ నేను గత 16 సంవత్సరాలుగా, మండల నాయకుడిగా, జిల్లా నాయకుడిగా, బాధ్యతలు నిర్వర్తించినందుకు.. నా సేవలను గుర్తించి బద్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా నియమించినందుకు భారతీయ జన తా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు. దగ్గుపాటి పురందరేశ్వరికి, జిల్లా అధ్య క్షులు వంగల శశి భూషణ్ రెడ్డికి, జిల్లా అసెంబ్లీ నాయకత్వానికి. కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే నాకు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ కోసం బద్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యల కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెను ప్రకారం పిల్లలకు ఆహారం వడ్డించాలని ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ విద్యాసామాగ్రి పాఠ్యపుస్తకాలు అన్ని అందించారా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఆడపిల్లలు పరిశుభ్రంగా పాటించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యను అభ్యసించవచ్చు అన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్ల ద్వారా ప్రత్యేక తరగతులు వహిస్తామని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్లు శ్రీనివాస్, రమేష్ సావిత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్దవటం మండలం లోని బొగ్గిడి వారి గ్రామపంచాయతీలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును ఆవిష్క రించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సచివాలయాలు లేనప్పుడు ఏదైనా తెలుసుకోవా లంటే కడపకు లేదా మండలానికి వెళ్లే పరిస్థితి ఉండేదని నేడు సచివాలయాల్లోనే పనులు జరుగు తున్నాయన్నారు. అమ్మఒడి ద్వారా విద్యదీవెన ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామ పంచాయతీకి ఎంతవరకు లబ్ది చేకూరుతుందో వివరిస్తూ బొగ్గిడివారిపల్లి గ్రామ పంచాయతీకి డిబిడి,నాన్ డిబిటి ద్వారా దాదాపు 21కోట్ల 33 లక్షల 16వేల 432రూపాయలు లబ్ది చేకూరిం దన్నారు. కాబట్టి మళ్లీ మళ్లీ జగనే అధికారంలోకి రావాలని పిలుపు నిచ్చారు. అలాగే గ్రామంలోని పలువురు ఆయా సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు ఆయా సమస్యల విషయమై చర్చించారు. మరికొన్ని సమస్యల గురించి ఇతర అధికారులతో చరవాణి సంభాషణ ద్వారా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్, బొగ్గిడివారిపల్లి సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి రెడ్డి, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరి రెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శోభన్ రెడ్డి, బొగ్గిడి శివరామిరెడ్డి రెడ్డి,పాపాన మల్లేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, జ్యోతి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో రోడ్లన్నీ గుంతలమయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతల ముయ్యమని రాత్రిపూట తిరగాలంటే ఎక్కడ కింద పడతామో అన్న భయంతో ప్రజలు తిరుగుతున్నారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వీఎస్ అమీర్ బాబు, అలంఖాన్ పల్లి టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం కడప నగరంలోని 10 డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని డివిజన్ మాజీ ఇంచార్జ్ మేకల విజయలక్ష్మి తెలుగు యువత మేకల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమా న్ని నిర్వహించి గడపగడపకు చంద్రబాబు వస్తే మేలు ఏం జరుగుతుందన్న వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కడప మేయర్ ఇంటికి కూతకూటి దూరంలో ఉన్న ముత్తరాసుపల్లెలో మంచి రోడ్లు లేవని రాత్రిపూట నడవాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండుసార్లు మేయర్గా సురేష్ బాబు ఉన్నప్పటికీ ముత్తరాసు పల్లె ప్రజల బాధలు పట్టవా అన్నారు. మేము తిరిగి క్రమంలో గడపగడపలో మహిళలు చంద్రబాబు ఎప్పుడు వస్తారంతున్నారని ఇప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటామని ప్రజలే అంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, జయరాం రెడ్డి, విట్టల్, చిన్న గురయ్యా, రామచంద్రయ్య, సుబ్రమణ్యం, సూర్యనారాయణ, రంగనాయకులు, శివ, కొండ య్య, పిచ్చయ్య, నడిపి సుబ్బయ్య, సుబ్బరాయుడు, సాంబశివ, కుంట బాబు, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజు యాదవ్, కృష్ణ యాదవ్, రవిశంకర్ యాదవ్, అయ్యవారయ్య యాదవ్, నాగేంద్ర నాయుడు, వీరభద్రయ్య, రాజా యాదవ్, మనోహర్ రెడ్డి, మహిళా నాయకురాలు స్వర్ణలత, మీనాక్షిజ్ ఉమాదేవి, మల్లేశ్వరి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం కోసం పాటుపడేది టీడీపీనే

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజా సంక్షేమం కోసం పాటుపడేది ఒక్క టీడీపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల కన్వీనరు రఘునాథరెడ్డి, కన్వీనరు రామమునిరెడ్డిలు పేర్కొన్నారు. వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో వివరాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించే ఏ ప్రభుత్వానికి కూడా ప్రజాస్వామ్యంలో మనుగడ ఉండదన్నారు. ఇలాంటి దోరణి ప్రస్తుతం సీఎం జగన్ అవలంబిస్తున్నారన్నారు. ఓటమి భయం పట్టుకోవడంతోనే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. పోలీసులను పావులా వాడుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అక్రమ అరెస్టులకు కాలం చెల్లిం దన్నారు. జగన్ పాలనతో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించి చంద్రబాబు అధికార పగ్గాలు పట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీరామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, గంగిరెడ్డి, గండి మాజీ చైర్మన్ వెంకటస్వామి, ముతుకూరు పక్కీరారెడ్డి, నిమ్మకాయల దర్బార్, మహ్మద్, పీరా సాబ్, గోగుల మారుతీ, వెంకటయ్య, రమణ రామగంగిరెడ్డి, పాపిరెడ్డి, మేదర రవికుమార్, ఆర్ఎల్‌వి రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నమ్మ మృతికి టీడీపీ నాయకుల ఘన నివాళి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన జయరాముగౌడ్ వారి తల్లి చెన్నమ్మ శుక్రవారం తెల్లవారుజామున మరణించడం జరిగినది. అందులోని భాగంగా బద్వేల్ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి అయినటువంటి బొజ్జ రోశన్న, టిడిపి మండల అధ్యక్షుడైన నగిరి బైరవ, రంగ సముద్రం ఇంచార్జి అయినటువంటి సుబ్బారావు టిడిపి నాయకులు మాజీ సర్పంచి అయినటువంటి స్వామి రెడ్డి, తెలుగుదేశం నాయకులు అంబవరం వెంకట రెడ్డి అందరూ కలిసి చిన్నమ్మ పార్థీవదేహానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

నిత్యాన్నదానానికి విరాళం

విశాలాంధ్ర -రాజంపేట: మండల పరిధిలోని భువనగిరి పల్లెకు సమీపంలోని జాతీయ రహదారి వద్ద గల అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానం కార్యక్రమానికి డి ఆర్ డి ఏ మాజీ రాష్ట్ర అధికారి, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు గారు తన తండ్రి యల్లటూరు వెంకట రాజు గారి జ్ఞాపకార్థం శుక్రవారం రూ 50 వేలు వితరణ చేశారు. ముందుగా శ్రీనివాసరాజు తన కార్యకర్తలు, మిత్రులతో కలిసి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు గారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకుని మండలం పాటు కఠోర నియమ, నిష్టలతో సాత్విక జీవనాన్ని గడిపే అయ్యప్ప మాలాధారుల నిష్ఠ, భక్తిశ్రద్ధలు అనిర్వచనీయమైనవని అన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటా క్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో శోభిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర,కడిమెల్ల శ్రీనివాస రాజు, యల్లటూరు శివరామరాజు, ఆకుల చలపతి, నాసర్ ఖాన్, పత్తి నారాయణ, సలీం,అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్ బాబు విద్యుత్ చౌర్యలను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సిబ్బందితో కలిసి సమీక్షించారు. అనంతరం మామిడికాయల యార్డు పరిసర ప్రాంతాలలో 147 సర్వీసులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీటిలో అదనపు లోడ్ కు సంబంధించి 7 సర్వీసులకు రూ.29,000 , 6 సర్వీసులకు మాల్ ప్రాక్టీస్ కింద 30,000 జరిమానా విధించారు. ఇఇ రమేష్, డిఇఇ మదుసూదన్, మదులత, ఎం.భాస్క ర రావు, ఎఇ మస్తాన్ వల్లి, రవికుమార్, యోగానంద్, రామాంజనేయులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర-రాజంపేట : నాగుల చవితిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణ పరిధిలోని బలిజిపల్లె గ్రామంలో వెలసి ఉన్న నాగమ్మ తల్లి (మానసా దేవి) ఆలయంలో ప్రత్యేక పూజలతో నాగుల చవితిని పర్వ దినాన్ని వేడుకగా నిర్వహించారు. మానసా దేవి ఆలయ నిర్వాహకులు గుగ్గిళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి నాగదేవతలకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది ఇక్కడ నిర్వహించే నాగుల చవితి వేడుకలకు మండలంలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వేడుకలో పాల్గొంటారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మంచినీరు, విశేష అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అయ్యప్ప పడిపూజలో చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి వారి గుడినందు అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి కార్యక్రమ నిర్వాహకులు పాల ప్రకాష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు, సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, సూర్యనారాయణ రాజు, నాగేంద్ర, వెంకటేష్ యాదవ్ అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజెపీ రాయచోటి అసెంబ్లీ కన్వీనర్‌గా ముక్కు పోగుల రమణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారతీయ జనతా పార్టీ రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ గా ముక్కు పోగుల రమణా ను నియమిస్తూ గురువారం రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి గారు ఉత్తర్వులు అందజేశారు. గతంలో ఏబీవీపీలో వివిధ బాధ్యతలలో నిర్వర్తిస్తూ స్టేట్ జాయింట్ సెక్రెటరీ వరకు పని చేశారు 20 సంవత్సరాలు కీలక బాధ్యతలో పనిచేయడం జరిగినది. ఈయన పనితనాన్ని గుర్తించి ఈరోజు రాయ చోటి అసెంబ్లీ కన్వీనర్ గా నియమిస్తూ రాయచోటిలో రాబోయే ఎలక్షన్లో పార్టీని బలపరుస్తారని నమ్మకంతో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్తారని నమ్మకంతో ఈయనను నియమించడం జరిగినది. లిరాయచోటి అసెంబ్లీ కన్వీనర్ గా నియమించినందుకు బిజెపి ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ముక్కు పోగులు రమణా గారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ కు, రాష్ట్ర అధ్యక్షుడు పురందేశ్వరి గారికి ,రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బిట్ర శివ నారాయణకు,జిల్లా ఇన్చార్జి చంద్ర మౌళితో పాటు నాకు సహకరించిన జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.

పలు ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సిద్ధవటం : సిద్ధవటం మండలంలోని వంతాటి గ్రామ పంచాయతీలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం, విలేజ్ క్లినిక్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాజంపేట శాసనసభ్యు లు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎస్.రాజంపేటలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేడా. సిద్ధవటం మండలంలోని ఎస్ రాజంపేట గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జు న్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాల బుక్ లేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డి,మండలం కన్వీనర్ నీలకం ఠారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ఉప మం డల అధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మహిళ నాయకు రాలు ఎకుల రాజేశ్వరీ రెడ్డి, ఎంపిటిసి జి.నాగిని, కో అప్షన్ మెంబెర్ నూర్ బాషా, గోపాల స్వామి, వైసిపి యూత్ కన్వీనర్ చైతన్య, సర్పంచ్ ప్రతినిధి లక్ష్మీ రెడ్డి, శివారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు జవహర్ బాషా, సంజీవ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రావుల సుబ్బా రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుప్పం సుబ్బా రెడ్డి,నాయబ్ రసూల్, ప్రతాప్ రెడ్డి,ఎస్ రాజంపేట సర్పంచ్ శాలిని, మాజీ సర్పంచ్ పార్ల రమణ, భవనాసి మునయ్య, వెంకట సుబ్బయ్య వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు ఎంఈఓ శంకరయ్య, అగ్రికల్చర్ఎఓ రమేష్ రెడ్డి, ఈఓపిఆర్డి పులిరాం సింగ్, ఎంఈఓ శంకరయ్య, ఎపీఓ నరసింహులు, పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం, ఇంచార్జ్ హౌసింగ్ ఎఈ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన కుంబాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీజగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులతో వెలసి ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ జీర్ణోదరాణ విగ్రహ ప్రతిష్టాపన కుంబాభిషేక మహోత్సవం వైభవంగా జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మరియు బ్రహ్మంగారి మఠం ఆయల ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి పర్యవేక్షణ, దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉదయం తెల్లవారుజా ము నుండి గంగానయనము, శాంతిపాఠము, అనుజ్ఞ, మహాగణపతి, స్వస్తిపుణ్యా వాహచనము, మాతృకా పూజ, ఆచార్యదిఋత్వి వరణ ము పంచగవ్యప్రాశంసం, దీక్ష ప్రవేశం, రక్ష బంధన ము, ప్రత్యేకహోమములు, శాలా ప్రవేశం, అఖండ స్థాపనం, షోడశస్థంబం పూజ, ప్రధాన కలశస్థాపనం, పరివార దేవతార్చనలు, మహా నైవేద్యం, మంత్రపుష్పం, మంగళ హారతు లు, తీర్ధ ప్రసాదాలు వినియోగం, రాత్రికి తిరుపతి జిల్లా వెంకటగిరి వాస్తవ్యులు నటరాజ నాట్యం మండలిబృం దం, సిద్ధయ్య గారి జ్ఞాపకం మార్గం సాంస్కృతిక కార్యక్రమాలు, శనివారం ఉద యం గణపతి పూజ, పుణ్య హవాచనము, పంచగవ్వము, యంత్రానుషాను నములు, మూలమంత్రం వాహణ ములు, విగ్రహ మూర్తు లకు పంచ మృత్తిక, పంచగ వ్యపంచా మృతం, ద్వాత్రింశత్, 10గంటల కు గ్రామంలోని కన్యముత్తైదువులచే సామూహిక కుంకు మార్చనలు, అనంతరం మహానైవేద్యం, తీర్ధ ప్రసాదా లు, కుంకుమార్చనలు. ఆదివారం ఉదయం తెల్లవారుజాము నుండే గణపతి పూజలు, ఆలయం విశేశహోమంలో యంత్రాభిషేకం కార్యక్రమాల ఏర్పాట్లతో పాటు వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.

కేకే రెడ్డి సేవలు ప్రశంసనీయం

కన్నుల పండుగగా సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయ తీకి ప్రవాస భారతీయుడు కృష్ణ కుమార్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమలనాథరెడ్డి కొనియా డారు. శుక్రవారం పెద్ద కారంపల్లి పంచాయతీలో మన్నూరు రామలక్ష్మమ్మ, నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి లుగా పాల్గొన్నారు. వారు మాట్లాడు తూ జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకునేందుకు కేకే రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివి అన్నారు. తల్లిదం డ్రుల పేరుతో ఫౌండేషన్ నిర్మించి ఎన్నో సేవా కార్యక్ర మాలను నిర్వహించడం అభినందనీయమన్నా రు. రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించాలని ఆకాంక్షించారు. మంగళ వాయిద్యాల తో, వేదమంత్రాలతో ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కన్నుల పండుగగా సీతారామ కళ్యాణ మహోత్సవా న్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి న భక్తులకు భారీగా అన్నదాన కార్య క్రమం నిర్వహిం చారు. చివరగా పురవీధుల్లో గ్రామోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట వైఎస్ఆర్సిపి నాయకు లు విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి) మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, చొప్ప ఎల్లారెడ్డి, ఎంపీటీసీ వరదరాజు, కేకే రెడ్డి సన్నిహితుడు బాలాజీ, వెంకట సుబ్బారెడ్డి, శుభోధ్ రెడ్డి, శివరామిరెడ్డి, శోభ, గీతాంజలి పాల్గొన్నారు.

నూతన ఆలయాలకు భూమి పూజ: ఈ కార్యక్ర మంలో భాగంగానే పెద్ద కారంపల్లి గ్రామపంచాయ తీలో దుర్గాపూర్ కాలనీ, కొండారెడ్డి ఎస్టీ కాలనీ, చర్ల అరుంధతి వాడ, బై రాజు పల్లి అరుంధతివాడ కాలనీలలో నూతన ఆలయాలకు ప్రవాస భారతీయు డు కేకే రెడ్డి ఘనంగా భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన ఆలయా లతో పాటు తమ ట్రస్టు ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని కేకే రెడ్డి తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు సామాజక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త ఓటర్లపై దృష్టి సారించండి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 18 నుంచి 19 సంవత్సరాలు వయసుగల ఓటర్ల పై దృష్టి సారించాలని, ఓటర్ల జాబితా ప్రొఫైల్ పక్కాగా ఉండాలని, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్... ఆర్డీవో లను, తాసిల్దార్లను, మునిసిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నాం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్.... ముసాయిదా ఓటర్ల జాబితా, ఫార్మ్ 6,7, 8,ఈపి రేషియో, స్త్రీ మరియు పురుషుల నిష్పత్తి, 18 సంవత్సరాల ఓటర్లు, ఓటర్ల జాబితా ప్రొఫైల్, తదితర అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ చాలా ముఖ్యమైన పని అని, ఎక్కువ సమయం దీనికే కేటాయించాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఫార్మ్ 6 7 8 దరఖాస్తులకు సంబంధించి 30 రోజుల పైబడి ఏ దరఖాస్తు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు. ఈపి రేషియో గురించి మాట్లాడుతూ... ఈపీ రేషియోలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండా లని, స్త్రీ-పురుష నిష్పత్తిలో తప్పులు దొర్లకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఓటర్లకు సంబంధించి... ఒకసారి తిరస్కరించబడిన దరఖాస్తును తప్పులు సవరించుకొని మళ్లీ దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీవో లు.. రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఎస్ డి సి శ్రీలేఖ, ఎలక్షన్ సెల్ అధికారులు, పాల్గొన్నారు.

గంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల తలరాత మార్చేది అక్షరమేనని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో అన్నమయ్య జిల్లా రాయచోటి లోని డైట్ కళాశాల యందు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఉషారాణి బాలల కోసం గ్రంథాలయ వారోత్సవాలు జరపడం శుభ పరిణామమన్నారు. వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.గ్రంథాలయ కార్యదర్శి అమిరుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని కేటాయించి గ్రంథాలయానికి సందర్శించాలని సూచించారు. రాయచోటి శాఖ గ్రంథాలయ అధికారి భరత్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ పుస్తకం పఠనం వార్తాపత్రికలు చదవడం వలన విజ్ఞానవంతుల వుతారని తెలియజేశారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి డివిజన్ వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం (డ్రాయింగ్) మరియు ముగ్గుల పోటీలను డైట్ కళాశాల రాయచోటి నందు 17వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగినది. పోటీల్లో గెలిచిన అభ్యర్థులకు ఈనెల 20వ తేదీన బహుమతులు ఇవ్వ బడతాయి అని డైట్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మరియు ఆర్గనైజర్స్ రెడ్డప్ప రెడ్డి, శ్రీదేవి , అసదుల్లా మరియు రెడ్డయ్య లెక్చరర్స్ తెలియజేశారు. రాయచోటి గ్రంథాలయ అధికారి భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



తెలుగుదేశంపార్టీ పథకాలతో టీడీపీ- జనసేన ప్రజల్లోకి:నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి వచ్చేఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ గెలుపేలక్ష్యంగా వైసీపీ వైఫల్యాలను ఎండ గట్టేందుకు రేపటినుండి తరచూ ప్రజల్లోకి వెళ్లాలని టీడీపీ-జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంఛార్జ్ జనం మెచ్చిన నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆయన కలికిరి మండలం తమ స్వగ్రామం నగిరి పల్లెలో టీడీపీ- జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఉమ్మడి కార్యక్రమం చేపట్టారు.ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వ్యవస్థలన్ని తన గుప్పెట్లోపెట్టుకొని పలు రంగాల ప్రజలకు మోసం చేస్తూ,ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ,తన సైకో పాలనను కొన సాగిస్తున్నారని ఆరోపించారు.తమ తాత ముత్తాతలు సపాదించిన ఆస్తి పత్రాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలను ముద్రించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.అదేవిధంగా జనసే పార్టీ ఇంఛార్జ దినేష్ మాట్లాడుతూ రాజకీ యాల్లో రాటుతేలిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో జనసేన పార్టీ కలసి ఉమ్మడి కార్యక్రమాలు చేపడతామని ప్రతి గ్రామంలో కార్యకర్తలు టీడీపీ కార్యక్రమాలకు కలసిపనిచేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో నల్లారి లక్ష్మీకర రెడ్డి,నల్లారి చంద్రారెడ్డి, కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, రెడ్డెప్పరెడ్డి,సతీష్ రెడ్డి,టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరులో ఘనంగా 56 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు నైనార్ మధుబాల ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వారి సూచనల మేరకుగ్రంధాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని పీలేరు గ్రంధాలయధికారి అమరనాథ్ తెలిపారు.శుక్రవారం 17 న పీలేరు శాఖ గ్రంధాలయమునందు కవి సమ్మేళనాలు,సెమినార్లు, రచయితల సందేశాలు పీలేరు శాఖా గ్రంధాలయం నందు ఘనంగా నిర్వహించడమైనది. ముఖ్య అతిధులుగా కవి, రచయిత మురళీధర్ .మరియు ఇతర కవులు షేక్. షమిమ్ కె.భాస్కర్ ,సరస్వతి శ్రీరామరాజు పాల్గొని. వారి గానాలు, పద్యాలు వారి సందేశాలతో ఎంతో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారికి గౌరవార్థం శాలువా కప్పి దేవున్ని చిత్రపటాలను ఇచ్చి సత్కరించడ మైనది స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులు65 మంది పాల్గొన్నారు.

జగన్ మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని అసత్యప్రచారం ఆపండి

విశాలాంధ్ర-పీలేరు: :జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని వైసీపీ నాయకులు వలంటీర్ ల చేత వేలిముద్రలు,వెకిలి చేష్టలు ఆసత్యప్రచారం మానుకోవాలని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులపై మండిపడ్డారు.ఆయన కలకడ పట్టణం టీడీపీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు,భూత్ కన్వీనర్లు,యూనిట్ ఇంఛార్జ లతో ఓటర్ లిస్ట్ ముసాయిదా గురించి వివరించారు.ఆయన మాట్లాడుతూ వలంటీర్ల చేత ఆధార్ కార్డులు సేకరించి వేలి ముద్రలు పెట్టిస్తూ మసిపూసి మారేడు కాయచేయడం, ప్రజలకు మభ్యపెట్టడం చూస్తుంటే జగన్ పిచ్చి తారా స్థాయికి చేరిందని ఇలాంటి ఆసత్యప్రచారంతో మరోసారి మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకోవెళ్లాలని సూచించారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చింతలకు మహిళల ఘన స్వాగతం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం ఉదయం వాల్మీకిపురం పంచాయతీ పరిధిలోని శివపురం, నల్లవాండ్ల పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో ఆప్యాయంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మహిళలకు అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని,అన్ని రంగాల్లో మహిళలకు వైకాపా ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తోందని జగనన్నకు బాసటగా మహిళలు సహకారం అందించాలని కోరారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించిన చింతల

విశాలాంధ్ర-వాల్మీకిపురం: శుక్రవారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి శివపురం గ్రామంలో పర్యటించడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తెలియపరచి సమస్యలను ఆరా తీసిన ఎమ్మెల్యే చింతలకు గ్రామస్తులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించ వలసిందిగా ఆదేశించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిక్షణం పేదల సంక్షేమం గురించి ఆలోచిస్తూ దేశంలో మరెక్కడా లేని పథకాలు రూపొందించి అందించడం జరిగిందని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను పల్లెలకు తీసుకొచ్చి నఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అని అన్నారు. ఏ సమస్య అయినాముందుండి అమలు చేయడమే తమ కర్తవమని ప్రజలతో మమేకమై న ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్, ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, హౌసింగ్ ఏఈ సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, వాలంటీర్లు, గృహసారథులు, ఆశా వర్కర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పంచాయతీరాజ్ శాఖ అధ్యక్షులు మరియు జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హబీబ్ భాషా కలిశారు. పీలేరు అభివృద్ధి పట్ల మంత్రి చేస్తున్న సహాయ సహకారాలు అలాగే ముఖ్యమైన నాయకులు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తో పాటు ప్రత్యేకంగా పీలేరు అభివృద్ధిపై దోహదపడుతున్నారని పేర్కొన్నారు. మంత్రితోపాటు తంబళ్లపల్లె శాసన సభ్యులు ద్వారకనాథరెడ్డి,ఏపీ.డిఎం సి డైరెక్టర్ హరీష్ రెడ్డి, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి,యంగ్ స్టార్ సుధీర్ రెడ్డి లను హబీబ్ భాషాతో రామాంజులు (సాక్షి), వైసీపీ నాయకులు మునీర్ కలిశారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విభిన్న రంగాల్లో విశేష సేవలందించిన వారికి పురస్కారాలు ప్రధానం

విశాలాంధ్ర-పీలేరు: భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ సరోజనమ్మ తెలిపారు. గురువారం ఆమె పీలేరులో మాట్లాడుతూ భారతదేశ 11వ మాజీ రాష్ట్రపతి, భారతరత్న, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతిని పురస్కరించుకుని "అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ తరపున కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్తలు, సంఘ సేవకులు, కవులు, కళాకారులు, పోరాటయోధులు, పాత్రికేయులకు ప్రతి ఒక్కరినీ అభినందిం చాలనే సంకల్పంతో తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మానవతా మూర్తి, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం పేరు మీద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులు, ప్రశంసాపత్రాలు, దుశ్శాలువాలతో సత్కరించడం జరిగినదని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు అధ్యక్షత వహించారని, ముఖ్య అతిథులుగా కందుల నరహరి, ఆత్మీయ అతిథులుగా అమ్యాక్స్ సిఈఓ డాక్టర్ జి. దశరథ రెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి, విశేష అతిథులుగా డాక్టర్ రమేష్ నాథ్, డాక్టర్ రాఘవరెడ్డి, రాస్ డైరెక్టర్ నాగరాజు, ఎన్. సత్యనారాయణ రాజు హాజరయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త అంకమనాయుడు, మల్లేశ్వరరావు, ఎం.సిహెచ్. సుబ్బారెడ్డి, షేక్ ఖాదర్ బాష, గొల్లపూడి తిరుపతిరావు, ఆర్టీసీ కండక్టర్ గండికోట ప్రమీల, ప్రవళిక తదితర ప్రముఖులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాంను భారతదేశం ఎప్పటికీ మరువని పేరు ప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. "అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ సరోజనమ్మ మాట్లాడుతూ అత్యంత విలువైన సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మాత్రమే "మంచి సమాజాన్ని" మనం నిర్మించగలవ న్నారు. ఎందరో మహానుభావుల చేయూత, ఆర్థిక సహాయసహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ కృషిని గుర్తించి సహాయపడితే ఈ సేవా కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లగలనన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఎంతో మందికి అనేక రకాల సాయం చేశామని గుర్తు చేశారు. తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా వృద్ధులు, నిస్సహాయులు, మొదలైనవారిని తన బాధ్యతగా ఆశ్రమాలలో చేర్పించడం, మంచి వ్యక్తుల ద్వారా ఆర్థికసహాయం అందించి, విద్యార్థులకు పుస్తకాల రూపంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని అనేకమంది డాక్టర్ సరోజనమ్మను కొనియాడారు. అనంతరం అతిథుల నుంచి పురస్కారాలు అందుకున్న వారిలో నేటి అమరావతి దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఎంసిహెచ్ సుబ్బారెడ్డి, పూజారి ఆట్ల వాసు రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ మాస్టర్, సంఘ సేవకులు బిఎస్. నారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వివిధ రంగాలు, ప్రాంతాల్లో ఉంటున్న తమ అందరినీ గుర్తించి, నీతి నిజాయితీకి మారుపేరైన భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం పేరుతో పురస్కారాలు ప్రకటించి, శ్రీవేంకటేశ్వరుని పాదాలచెంత సత్కరించడం మరిచిపోలేని విషయమని, మేమందరం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నాయుడు, షేక్ ఖాదర్ బాష, గొల్లపూడి తిరుపతిరావు, గండికోట ప్రమీల, కూచిపూడి నృత్య కళాకారిణి పాలగిరి హరిత, ఆర్గానిక్ వ్యవసాయ ఆదర్శ రైతు షేక్ బోదేషావలి, ధనుష్, గణేష్, ముని గోపాలకృష్ణ, షేక్ సమీర, గాయత్రీదేవి, ఎం. సూర్యనారాయణ మూర్తి, పంతంగి రామకృష్ణ, పి. పద్మావతి భాయ్, అల్లం సత్యం, పర్స నాగవర్ధిని, కె. అమృత్ కుమార్, వి. శ్రీరామ్ కుమార్, రుద్రరాజు వెంకటరవి, కొండ సతీష్, తదితరులు పురస్కారాలను అందుకున్నారు. అబ్దుల్ కలాం పేరుతో పురస్కారాలు అందుకున్న వారు డాక్టర్ సరోజనమ్మ, దామోదర నాయుడు, కందుల నరహరి, ఆర్. వెంకటరవి, ఏనుగు అంకమ నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ లీగల్ అడ్వైజర్ శ్రీరామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువు సంరక్షణ అందరి బాధ్యత



విశాలాంధ్ర-పీలేరు:-నవజాత శిశువు యొక్క జీవిత కాలాన్ని మరియు ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా ప్రతి తల్లికి మరియు కుటుంబ సభ్యులకు సంపూర్ణ అవగాహన అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం పట్టణ ఆర్టిసి నల్లగుట్ట అంగన్వాడీ సెంటర్లో జాతీయ నవజాతి శిశు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తల్లులకు శిశు సంరక్షణపై డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన తమ బృందం తో కలిసి నిర్వహించారు.నవంబర్15 తేదీ నుండి 21 తేదీ వరకు సచివాల యం వారిగా గుర్తించిన నవజాతి (0-28 రోజులు) శిశువులను స్థానిక ఆరోగ్య సిబ్బంది సలహాలు సూచనతో పాటు లోపాల్ని గుర్తిస్తారని డాక్టర్ తెలిపారు. తరువాత డాక్టర్ పుట్టుకతో లోపాలు శిశువులకు ఉన్నవేమో పరీక్షించి, బొడ్డు తాడుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లికి వ్యకిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత పై మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని టీకాలు ఆవశ్యకత, బిడ్డకు,బిడ్డకు మధ్య ఎడమ తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలు గూర్చి తల్లులకు డాక్టర్ అవగాహన కల్పించి సూచన సలహాలందించారు.కార్యక్రమంలో కొండయ్య హెల్త్ ఎడ్యుకేటర్, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం జయకుమారి,సిహెచ్వో ఆయేషా ఆశా,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల భూములకు సర్వహక్కులు కల్పించిన ప్రభుత్వం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎన్నోసంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు ప్రభుత్వం యాజమాన్య హక్కులు కల్పించి భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా, నూజివీడులో పేదలకు భూ పంపిణీ, నిషేధిత భూములకు భూయాజమాన్య హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తో కలిసి నిషేధిత భూములకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. భూమిలేని పేదలకు భూమిని అందిస్తూ నిషేధిత భూములపై సర్వహక్కులు కల్పించి పేద రైతుల చిరకాల భూ సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎవరు చేయలేని సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుని అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, చుక్కల భూములను 22 ఏ జాబితా నుండి తొలగించి పేద భూములకు భూహక్కుపత్రాలు పంపిణీ చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం భూములకు ఎంతో విలువ ఉందని రైతులు తమ భూములను అమ్ముకోకుండా భవిష్యతరాలకు ఉపయోగించుకోవాలన్నారు. రోజురోజుకు భూముల విలువ పెరుగుతుందే తప్ప భూమి విలువ తగ్గదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భూములకు సర్వహక్కులు కల్పించడంతో భూములు అమ్ముకొని ఆర్థిక ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దన్నారు. భూ కబ్జాలకు తావు లేకుండా ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం ద్వారా రైతు భూమికి ఒకే ఎల్ పిఎం నెంబర్ కేటాయించి మీ భూములకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదలకు సంబంధించిన కార్యక్రమం...! ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూములకు యాజమాన్య హక్కులు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నిషేధిత భూములకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడం ఎంతో శుభ పరిణామమన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాలలో పేదలకు భూ పంపిణీ... ఆ భూములపై సర్వహక్కులు కల్పించడం జరుగుతోందన్నారు. దేశంలో మొదటిసారిగా అనేక రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో 4 వేల గ్రామాలలో 42.6 లక్షల ఎకరాలలో రీసర్వే పూర్తి చేసి17.53 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. చట్టబద్ధత కల్పించిన పేదల భూములకు రీసర్వే చేయడం జరిగిందని రీ సర్వే చేసిన భూములు ఎవరు తీసుకునే అవకాశం లేదన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో 2100 మంది లబ్దిదారులకు గాను3000.84 ఎకరాల నిషేధిత భూములకు సంబంధించి భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రపంచస్థాయి మేధావులుగా ఎదగాలి

విశాలాంధ్ర-రాజంపేట: విద్యార్థులు ప్రపంచ స్థాయి మేధావులుగా ఎదగాలని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి చొప్పా గంగిరెడ్డి తెలిపారు. భోజన పల్లెలోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సులో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ముఖ్య అతిధులు, అధ్యాపకులు, విద్యార్థుల నడుమ మొదటిరోజు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలు విజ్ఞాన కేంద్రాలని, విద్యార్థులు కళాశాల స్థాయి నుంచి ప్రపంచ మేధావులుగా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. సదస్సుకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మేధావుల బోధనలు, పత్ర ప్రదర్శనలు, ఔషధ రంగంలో శాస్త్రీయ ప్రదర్శనలు తిలకించి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఏ.పి.టి.ఐ బ్రాంచ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా 100కు పైగా ఫార్మసీ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాండి చ్చేరి మదర్ తెరిస్సా ఫార్మసీ కళాశాల పరిశోధనా కేంద్రం ప్రిన్సిపల్ వి.గోపాల్ మాట్లాడుతూ ఔషధ మొక్కల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఔషధ మొక్కలు మానవాళికి జీవనాన్ని ఇస్తున్నాయని కొనియాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, చైర్మన్ రామచంద్రారెడ్డి, బెంగళూరు ఫార్మసీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.రామచంద్ర, జంతు శాస్త్రం విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి రామిరెడ్డి, అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ, సదస్సు సమన్వయకర్త డాక్టర్ పి.అనిత, సహ సమన్వయకర్తలు గిరీష్ కుమార్, మధు, అధ్యాపకులు డాక్టర్ సమత నాయుడు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించని కరవు

విశాలాంధ్ర -మదనపల్లి: నిమ్మనపల్లి సర్కుల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా తీవ్ర వర్షాభావంతో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినాయని వ్యవసాయం చేసే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని పంటలన్నీ పూర్తిగా ఎండిపోయాయని వర్షాకాలంలో వర్షాలు లేక చేసిన పంటలు ఎండిపోయాయని రాష్ట్రంలో 482 మండలాలలోకరువు ఏర్పడిందని కరువును తక్కువగా చూపి కేంద్రానికి నివేదికలు పంపడంలో. పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని మండలాలను కరువుగా ప్రకటించి నివేదికలను కేంద్రానికి సమర్పించారని ఇక్కడ ప్రభుత్వం విఫలమైందని వ్యవసాయ కూలీలు వలసలు పోతున్నారని కర్నూలు జిల్లాలో కూలీల వలసలు అధికంగా ఉన్నాయని ఉపాధి హామీ పథకం ప్రభుత్వం నీరు కారుస్తోందని కూలీల వలసలను అరికట్టడంలో పనికి ఉపాధి హామీ పథకం పనికిరాకుండా పోయిందని విమర్శించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనాతో ప్రజలు బాధపడ్డారని ఇప్పుడు కరువు కోరలలో చిక్కుకొని ప్రజలు బాధపడుతున్నారని మంత్రి రోజా కరువు చంద్రబాబు కవల

పిల్లలని ఎప్పుడూ విమర్శిస్తుంటారని 122 సంవత్సరాల చరిత్రలో ఇంతటి వర్షాభావం ఎప్పుడూ లేదని గణాంకాలు చెబుతున్నాయని ఇప్పుడు రోజా గ%శ్రీ% ఏం సమాధానం చెప్తారని వెంటనే ప్రత్యామ్నాయంగా రైతులకు పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని పంట నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 50 వేల రూపాయలు వరి పంటకు ఇవ్వాలని ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని పనికి ఉపాధి హామీ పథకాన్ని వెంటనే ప్రారంభించి కూలీల వలసలను అరికట్టాలని విత్తనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు రైతు నాయకుడు బద్దెల రాజన్న వినోద్ కుమార్ వేణు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మీట్స్‌లో ఇమేజ్ డిజిటల్‌పై అవగాహన

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ భాగము వారు " ఇమేజ్ ప్రాసెసింగ్ అండ్ కంప్యూటర్ విషన్" అంశం పై హాండ్స్ ఆన్ వర్క్షాప్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు లోని డాక్టర్ అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ బి. మధు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ఇమేజ్ ప్రాసెసింగ్ నందు ఇమేజ్ చిత్రాలు ల పరామితులు మరియు లక్షణాలను ట్యూన్ చేయడం ద్వారా ఇమేజ్‌లను మెరుగుపరిచ వచ్చని అన్నారు. ఇమేజ్ ప్రాసెసింగ్ అనేది కంప్యూటర్ విజన్ యొక్క ఉపసమితి అని అన్నారు. గత కొన్ని సంవత్సరాలలో వివిధ సాంకేతిక రంగాలపై లోతైన అభ్యాసం ద్వారా పరిశోధనలలో నూతన అధ్యయనాలను కనుగొంటున్నాము అని, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, బయోమెట్రిక్స్ మరియు ఫేషియల్ రికగ్నిషన్ అన్నీ పని చేయడానికి కంప్యూటర్ దృష్టిపై ఆధారపడతాయి అని అన్నారు. కంప్యూటర్ దృష్టిలో ప్రధాన అంశం ఇమేజ్ ప్రాసెసింగ్ అని అన్నారు. ఇమేజ్ ప్రాసెసింగ్ అనేది ఇమేజ్‌ని డిజిటల్ రూపంలోకి మార్చడం మరియు దాని నుండి కొంత ఉపయోగకరమైన సమాచారాన్ని పొందడానికి నిర్దిష్ట కార్యకలాపాలను నిర్వహించడం అని అన్నారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్, ప్యాటర్న్ రికగ్నిషన్, మెషిన్ లర్నింగ్ మరియు కంప్యూటర్ గ్రాఫిక్స్‌ను కలిపే సాంకేతికతలు ఇందులో ఉన్నాయని, విద్యార్థులు వాటి పై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ రోజు మనం ఉపయోగించే ఇమేజ్ ప్రాసెసింగ్ యొక్క అత్యంత సాధారణ అప్లికేషన్‌లలో ఒకటి ఫేస్ డిటెక్షన్. ఇది లోతైన అభ్యాస అల్గారిథమ్‌లను అనుసరిస్తుంది, ఇక్కడ యంత్రం ముఖం యొక్క ఆకారం, కళ్ళ మధ్య దూరం మొదలైన మానవ ముఖాల యొక్క నిర్దిష్ట లక్షణాలతో పై ఆధ్రపడి ఉంటుంది. ఫేస్ డిటెక్షన్ అనేది సెక్యూరిటీ, బయోమెట్రిక్స్ మరియు ఈ రోజుల్లో చాలా సోషల్ మీడియా యాప్‌లలో అందుబాటులో ఉన్న ఫిల్టర్‌లలో ఉపయోగించే ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. విద్యార్థులు ఈ నూతన టెక్నాలజీ పై అవగహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమం లో కలశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, కన్వీనర్ బి విద్యాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలోనూ కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: తెలంగాణ లో ప్రవేశ పెట్ట నున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తరహా లోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సందర్భం గా కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న మేనిఫెస్టోలోని పలు అంశాలను ఆయన వెల్లడించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామీణ వైద్యులకు కూడా గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం హర్షనీయమన్నారు. అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్లు కావస్తున్న జగన్ ప్రభు త్వం గ్రామీణ వైద్యుల గురించి పట్టించు కోలేదని, ఇచ్చిన హామీ కూడా విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపి లకు ఐడి కార్డులు ఇస్తామని కాంగ్రెస్ భరోసా కల్పించడం శుభపరిణా మన్నారు అంటే ఆర్ఎంపీ పనితనా నికి గౌరవము లభిస్తుం దన్నారు. ఇదే విషయాన్ని తాము ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని. ఆయన కూడా మా విన్నపా నికి స్పందించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరహాలో ఏపీలోనూ ఆర్ఎంపి వైద్యులకు గుర్తింపు కార్డులు అందజేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

12వ కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, దేశానికి సేవ చేయడానికి ఎన్.సి.సి ఎంతగానో ఉపయోగపడుతుందని 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాజ్ కుమార్ థాపా అన్నారు. ఈ ట్రైనింగ్ క్యాంపు నవంబర్ 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించ బడుతుందని అంతేకాకుండా ఈ క్యాంపు నందు డ్రిల్, మ్యాప్ రీడింగ్, నాయకత్వ లక్షణాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్, ఫైరింగ్ మరియు ఆయుధ శిక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా ఈ క్యాంపు నందు కడప, అన్నమయ్య, అనంతపురం, తిరుపతి, చిత్తూరు మరియు సత్యసాయి జిల్లాల నుంచి సుమారుగా 600 మంది ఎన్.సి.సి క్యాడెట్లు హాజరవుతు న్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, మహేష్, రాజు పరేడ్ శిక్షకులు అశోక్, గోపాల్ రెడ్డి, ఆఫీసు సిబ్బంది సూపరింటెండెంట్ సరస్వతి దేవిడ్ ఉమా ప్రియా రాజగోపాల్ రెడ్డి శివ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

గిరినగర్‌లో 'బాబు షూరిటీ ..భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పంచాయతీ లోని గిరి నగర్ గ్రామంలోని కొన్ని కుటుంబాల ఓటర్లును కలిసి 2024 లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చాక వచ్చే పథకాలను బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ అనే నినాదంతో ప్రజలకు చేరువ అవుతామని మండల టీడీపీ నాయకులు పేర్కొన్నారు. బద్వేల్ నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి బొజ్జ రోశన్న, పోరుమామిళ్ల మండల టిడిపి అధ్యక్షులు నగిరి భైరవ, రంగసముద్రం ఇన్చార్జి సుబ్బారావు, బొజ్జ రాజగోపాల్, బి. చిన్నయ్య, వల్లాటి దానం, దాసరి పల్లె రమేష్, బి గోపన్న, ముండ్లపాటి గురప్ప, కమలా పురం ప్రభాకర్, బి. కిషోర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసెంబర్ 21 కల్లా 4వేల ఇళ్లు పూర్తిచేయాలి :ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా కాలనీలలో డిశెంబర్ 21కల్లా 4వేల ఇళ్లు పూర్తిచేయాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్మెన్ ఛాంబర్ లో హౌసింగ్ అధికారులు, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డిశెంబర్ 21 ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అనేక కార్యక్రమాలు ప్రొద్దుటూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సందర్భములో జగనన్నా కాలనీలో 4వేల ఇళ్లు పూర్తిచేసి పేదలకు పంపిణి చేయాలని ఇళ్లను పూర్తి చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు సంసిద్దం కావాలని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క ఇళ్లు కూడ పేదలకు నిర్మించి ఇవ్వలేదని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రొద్దుటూరులో రూ.1000కోట్లు ఖర్చుచేసి పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మెన్ బి.లక్ష్మిదేవి, కమీషనర్ వెంకటరమణయ్య, హౌసింగ్ డీఈ కృష్ణయ్య, ఏఈ వెంకటేశ్వ ర్లు, మెప్మా అధికారిణి కెజియాజాస్మిన్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఎస్పీచే వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు ప్రదానం

విశాలాంధ్ర -కడప : పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'ను అందచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముగ్గురు సివిల్, ఒక ఏ.ఆర్ సిబ్బందిని ఎంపిక చేసి అందచేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలో ఆరేళ్ళ క్రిందట జరిగిన హత్య కేసులో ముద్దాయికి పదేళ్ల జైలు శిక్ష, రూ. 50 వేల జరిమానా ను ప్రొద్దుటూరు సెకండ్ ఏ.డి.జె కోర్టు విధించింది. ప్రొద్దుటూరు టూ టౌన్ లో కోర్టు ప్రాసెస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.రామాంజనేయులు (పి.సి-2812) సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశ పెట్టడంలో కీలక పాత్ర పోషించారు. ఎం.రామాంజనేయులు కు జిల్లా ఎస్.పి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి అభినందించా రు. కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ జిల్లా రాయపురం గ్రామానికి చెందిన ఓ మహిళను గుర్తించి వారి కుటుంబీకులకు అప్పగించడంతో కీలక పాత్ర పోషించిన ముద్దనూరు పి.ఎస్ కానిస్టేబుల్ ఎన్.వాణి (డబ్ల్యూ.పి.సి-3459) ని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన బద్వేలు పి.ఎస్ కానిస్టేబుల్ డి.నరసింహులు (పి.సి-3032) ను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు. ఏ.ఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి.నాగేశ్వర రావు ఏ.ఆర్ హెచ్.సి - 2434) జనరల్ డ్యూటీలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి విధులనైనా నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వహిస్తూ ఉన్నతాధికారుల వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ నాగేశ్వర రావు ప్రతిభను గుర్తించి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు ను అందచేసి అభినందించారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందించి పోలీస్ శాఖ ఔన్నత్యాన్ని పెంపొందించారని, ముమ్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆకాంక్షించారు.

వైసిపి ఆరాచకాలను ఎదుర్కొంటాం : టిడిపి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రజలకు అండగా నిలబడి వైసిపి ఆరాచకాలను ఎదుర్కొంటాం అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నాయుడోరి రమణ వైసిపి ని హెచ్చరించారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని పాపిరెడ్డిపల్లిలో జరిగిన భవిష్యత్తుకు బాబు గ్యారంటీ కార్యక్రమం నాయుడోరి రమణ అధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి భవిష్యత్తుకు బాబు గ్యారంటీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకుల అక్రమ అరెస్టుతోనే వైసిపి ఆరాచక పాలనకు పతనం మొదలైందని విమర్శించారు. జగన్ నియంతృత్వ విధానాలతో ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనయాదవ్, కిష్టయ్యయాదవ్, దుద్యాల జయచంద్ర, అనితదీప్తి,అనగాని సతీష్, పశుపులేటి రమణ,అలసాని విశ్వనాథ్, సుశాంత్,కోటపాటి సుబ్రమణ్యం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి తండ్రి, భార్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి, భార్య మౌనికలు హైదరాబాద్‌లో నారా లోకేష్‌ను కలిసి ప్రవీణ్ అరెస్ట్‌పై వివరించారు. అనంతరం లోకేష్ అక్రమ కేసుపై, అరెస్ట్, బెయిల్, పిటిషన్ మొదలగు విశయాలపై చర్చించారు. త్వరలోనే ప్రవీణ్‌బయటికి వస్తారని, ప్రభుత్వ కుట్రలో భాగంగానే ప్రవీణ్‌ను అరెస్ట్ చేశారని వారికి భరోసా కల్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటుందని, ప్రవీణ్ జైల్లో ఉన్న వెనకడుగు వేయకుండా భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నడిపిస్తున్న మౌనిక, ప్రవీణ్ అక్క హారితను లోకేష్ అభినందించారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. నిరంతరం ప్రజల పక్షానే పోరాడే ప్రవీణ్ తనకు తమ్ముడు అని, ప్రవీణ్ విశయంలో అన్ని విధాల అండగా ఉంటానని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

గ్రంథాలయాల విశిష్టతను కొనియాడేలా అలరించిన కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల నాల్గవ రోజున సాయంత్రం బహుభాష కవి సమ్మేళనంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము కు సభాధ్యక్షులుగా ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వరరెడ్డి వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమము లో తెలుగు, సంస్కృతం, ఉర్దూ భాషలలో తమ కవితలను వినిపించడం జరిగింది. కవితల్లో అన్నిటింటి కంటే మానవత్వమే మిన్న అంటూ కవితల్లో తెలుగు, ఉర్దూ గజల్స్, రూపంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన వ్యక్తుల హృదయాలను గెలుచుకోవడం జరిగి నది. ఈ కార్యక్రమ ములో దాదాపు 20 మందికి పైగా కవులు పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిధులుగా డాక్టర్. వల్లూరు బ్రాహ్మయ్య జిల్లా బిసి సంక్షేమ అధికారి,లయన్ పద్మప్రియ చంద్రరెడ్డి ఉపాధ్యక్షులు లయన్స్ క్లబ్ అఫ్ కడప వారి పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీలకు విశేష స్పందన: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల నాల్గవ రోజున విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహి చడం జరిగినది. ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు నేను చదివిన మంచి పుస్తకం 8,9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు పుస్తకం దాని విలువ ఏమిటి 6 ,7 విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు అనే అంశాల మీద 20 స్కూల్స్ నుండి 154 మంది విద్యార్థులువకృత్వ పోటీలకు హాజరు కావడం జరిగినది విజేతలకు 19 వ తేదిన బహుమతులు ప్రధానం చేయ బడును. ఈ కార్యక్రమము లో ,అరుణ ,రజని ,పుష్పరాజు ,డిప్యూటీ లైబ్రేరియన్స్ పవన్, బాబ్జి, సుబ్రమణ్యం, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్ శ్రీనివాసులు, శేఖర్, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు వివిధ దేశాల నాణేముల ప్రదర్శన: 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల ఐదవ రోజున వివిధ దేశాల నాణేముల ప్రదర్శన రేపు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు నిర్వహించబడును. ఈ కార్యక్రమములో భారతదేశ నాణేములతో పాటు విదేశీ నాణేముల ప్రదర్శనలో ఉంచబడును కావున విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశం ను ఉపయోగించుకోవాలని కార్యదర్శి యస్ అమీరుద్దిన్ తెలియజేసారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంధర్భంగా గురువారం ఉదయం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. బాలల కథలు, దేశనాయకుల పుస్తకాలు, వేమన, సుమతీశతక పుస్తకాలు, పొడుపుకథలు, సామెతలు, పుస్తకాలు, బాలసాహిత్యం మొదలగునవి ప్రదర్శనలో ఉంచారు. పాఠశాల విద్యార్థులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, విశ్రాంత తెలుగు పండితుడు వెంకటేశు విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలు గ్రంథాలయాలకు వచ్చి చదవడం వల్ల ఎంతో విజ్ఞానం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గౌతమ్ స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర-గాలివీడు:మండల కేంద్రము లోని స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి శ్రీనివాసులు రెడ్డి (10 వ తరగతి) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపకైనట్లు పాటశాల యాజమాన్యం సింటో ఇమ్మా నెయల్, జైజు థామస్ లు తెలిపారు. శుక్రవారం స్కూల్,గేమ్ ఫెడరేషన్ వై.యస్. ఆర్.కడప జిల్లా వారు బద్వేల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థి మదనపల్లిలో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

9 మెడికల్ ఆఫీసర్ పోస్టుల ఫైనల్ మెరిట్ జాబితా విడుదల

విశాలాంధ్ర -కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప జిల్లా వారి పరిధిలో జాతీయ అర్బన్ ఆరోగ్య పథకము ఎన్ యు హెచ్ ఎం ప్రోగ్రాం నందు ఏర్పడిన 9 మెడికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ నెంబర్ 3/2023,ఫైనల్ మెరిట్ జాబితా ప్రకారం అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసిన జాబితాను కడప డాట్ ఏపీ జీవోవి వెబ్ సైట్ నందు ఉంచడమైనది. ఎంపికైన అభ్యర్థులు 20 11 2023 తేదీన ఉదయం 10:30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కడప నందు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ మరియు కౌన్సిలింగ్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు తెలిపారు.